| | | | |
|---|---|---|---|
| Published Date: | 9 Oct 2025 | Publication: | Andhra Prabha (Telugu) [Hyderabad] |
| Journalist: | Bureau | Page No: | 10 |
| Circulation: | 25,000 | | |

# టాటా డైనమిక్ ఈక్విటీ- ఫండ్ ఆవిష్కరణ

**హైదరాబాద్, అక్టోబర్ 8 (ఆంధ్రప్రభ) :** టాటా ఇండియా డైనమిక్ ఈక్విటీ ఫండ్ - గిఫ్ట్ ఐఎఫ్ఎస్సీని ప్రారంభించేందుకు ఐఎఫ్ఎస్సీఏ నుంచి అనుమతి లభించినట్లు టాటా అసెట్ మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఇందులో కనీస పెట్టుబడి పరిమాణం 500 డాలర్లుగా ఉంటుంది. వృద్ధి చెందుతున్న భారత ఈక్విటీ మార్కెట్లో సులభంగా ఇన్వెస్ట్ చేసేందుకు, ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఎకానమీ వృద్ధి గాథలో పాలుపంచుకునేందుకు గ్లోబల్ ఇన్వెస్టర్లకు ఈ ఫండ్ అవకాశం కల్పిస్తుంది. ఈ రిటైల్-ఫోకస్డ్ ప్రోడక్టు, ఇన్‌బౌండ్ ఫీడర్ ఫండుగా డిజైన్ చేయబడింది. ఇది మ్యుచువల్ ఫండ్ ఈక్విటీ స్కీముల్లో, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లో (ఈటీఎఫ్) ఇన్వెస్ట్ చేస్తుంది. ఈసందర్భంగా టాటా అసెట్ మేనేజ్‌మెంట్ హెడ్ (ఇంటర్నేషనల్ బిజినెస్) అభినవ్ శర్మ మాట్లాడుతూ... గిఫ్ట్ ఐఎఫ్ఎస్సీ - టాటా ఇండియా డైనమిక్ ఈక్విటీ ఫండ్ అనేది 500 డాలర్ల కనీస పెట్టుబడి పరిమాణంతో అందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే ప్రవాసులకు గణనీయంగా పన్ను ప్రయోజనాలను కూడా అందిస్తుందన్నారు. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఈ ఫండు, పెట్టుబడులను కేటాయిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఏయూఎంలో 50-100 శాతం నిధులను విస్తృత ఫండ్స్‌లోనూ, 0-50 శాతం భాగాన్ని సెక్టోరల్ అండ్ థీమ్యాటిక్ ఫండ్స్‌లోను ఇన్వెస్ట్ చేస్తుందని తెలిపారు.